# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 17 సెప్టెంబరు, 2024 | పేజీలు : 4




2

రెడ్ క్రాస్ సంస్థ సేవలు ప్రశంసనీయం

# సాయుధ పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్చాలి





ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవాలలో భాగంగా సోమవారం భువనగిరి మండలంలోని బస్వాపురం గ్రామంలో స్వాతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధులు ముదిగొండ జమ్మయ్య, దుర్గపతి గౌరయ్య, వర్రె నరసయ్యల స్మారక స్థూపానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలనకు నిజాం సైన్యానికి వ్యతిరేకంగా పోరాడి కోట్లాదిమంది ప్రజలలో చైతన్యాన్ని రగిలించిన యోధులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు ఉడత రాఘవులు, శాఖ కార్యదర్శి చిక్క బిక్షపతి, సీనియర్ నాయకులు రాసాల పెంటయ్య, నోముల ఐలయ్య, మద్రి నర్సయ్య, మచ్చ వెంకటయ్య, పిట్టల మల్లేష్, ముదిగొండ జమ్ములు, నరాల చంద్రయ్య, నరాల వెంకటేష్, బరిగే కరుణాకర్, బోల్ల సిద్ధులు, ఉడత రాజు, ముసునూరు చంద్రశేఖర్, ఏనుగు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎందరూ మహానుభావులు అసువులు బాశారు. అమరవీరుల ఆశయలను కొనసాగించాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు అన్నారు. సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ఆత్మకూర్ మండల కేంద్రంలోని కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం, కామ్రేడ్ గుర్రం యాదగిరిరెడ్డి, కామ్రేడ్ చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి వారికి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండ ల సిపిఐ కార్యదర్శి మారుపాక వెంకటేశం, మండల సహకార్యదర్శి బత్తిని నరేష్, మండల కార్యవర్గ సభ్యులు సోలిపూరం లింగారెడ్డి, జల్ది రాములు, జక్క దయాకర్ రెడ్డి, బొబ్బల లాల్ రెడ్డి, కసరబోయిన సత్తయ్య, సుంకరి రామచంద్ర, మారూపక స్వామి, ఎండి నహీం పాల్గొన్నారు.

**ప్రజాపక్షంసంస్థాన్/నారాయణపురం:** మహత్తరమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో, మతోన్మాద రాజకీయాలను తిప్పికొట్టాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండలం, జనగాం గ్రామంలో అమరులకు నివాళి అర్పించారు. కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహం నుండి రాచకొండ గుట్టల్లో దేవుని గుండ్ల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కప్పల నర్సింహా, మంచాల జంగయ్య, మంచాల సైదులు, కొండూరు స్వామి, బైకని రాజు, శనిగల జంగయ్య, మోత్యా, కొండూరి యాదయ్య, తండ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ ఒడిలో గణపయ్య..

### నిఘా నీడలో శోభాయాత్ర... నిరంతర పర్యవేక్షణ

### బాజా భజంత్రీల చప్పళ్లు.. కోలాటం.. చెక్క భజన నృత్యాలతో శోభాయాత్ర

### నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 4831 విగ్రహాల నిమజ్జనం





ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి : తొమ్మిది రాత్రిళ్లు పూజలు అందుకున్న గణపయ్య సోమవారం గంగమ్మ ఒడికి చేరారు. గణేష్ ఉత్సవాలు ముగిసిన అనంతరం భక్తులు గణపయ్యను శోభయాత్ర ద్వారా గంగమ్మ ఒడిలో చేర్చారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 4,831 విగ్రహాలను భక్తులు నెలకొల్పారు. సోమవారం చివరి రోజు పూజలు అందుకున్న గణనాధునికి బాజ బజంత్రీల చప్పళ్లు.. కోలాటం, చెక్క భజనల నృత్యాలు, ఆటల పాటలతో విచిత్ర వేషాలతో కిలో మీటర్ల కొలది ప్రసాదాలు పంచుకుంటూ శోభయాత్రను నిర్వహించారు. జిల్లా కేంద్రంలో పాతబస్తీ హనుమాన్ నగర్‌లో నెలకొల్పిన గణేష్‌ని శోభయాత్రలో రోడ్డు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్‌లు పాల్గొన్నారు. నల్లగొండ పట్టణ కేంద్రంలోని 9 అడుగుల లోపు విగ్రహాలు నల్లగొండ పట్టణంలోని వల్లభ రావు చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయడం జరిగింది. 9 అడుగుల పై బడిన విగ్రహాలు 14వ మైలురాయి వద్ద నిమజ్జనం చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ నిఘా, సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణలో శోభ యాత్ర జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులు, నల్లగొండ (మిగతా2లో)

# అంగరంగవైభవంగా శోభాయాత్ర

### గంగమ్మ ఓడికి చేరిన గణనాథుడు





ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి: వినాయకుడి నిమజ్జన శోభయాత్ర సూర్యాపేట జిల్లాలో అంగరంగవైభవంగా సాగింది. నవరాత్రి ఉత్సవాల్లో దేవదేవుడైన ఆ గణనాథున్ని ప్రతిష్టించి తొమ్మిది రోజుల పాటు భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు చేశారు. భక్తులు కోలాహలంగా కోటాలాలు, నృత్యాలు చేస్తూ శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. అనంతరం ఘనంగా పూజలందుకున్న గమనాథుడు గంగమ్మ తల్లి ఒడికి చేర్చారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా పల్లెల నుండి పట్టణాల వరకు దాదాపు 3500ల విగ్రహాలను భక్తులు ప్రతిష్టించారు. విగ్రహ ప్రతిష్టలకు ముందుగా పోలీసుల నుండి అనుమతి పొందాల్సి ఉండగా 2670 విగ్రహాల ప్రతిష్టలకు మాత్రమే భక్తులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. కాగా పోలీసులు నిర్వహించిన జియో ట్యాగింగ్ ద్వారా మరో 800లకు పైగా విగ్రహాలను ప్రతిష్టించినట్లుగా గుర్తించారు. నవరాత్రి ఉత్సవాల్లో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా ఎస్పి సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాలతో ఆయా మండలాల పోలీస్ అధికారులు డిజే సౌండ్ సిస్టామ్ ఏర్పాట్లను నిషేదించారు. శోభయాత్ర, నిమజ్జనం ప్రశాంతవాతావరణంలో జరిగేలా ముందస్తుగా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు. సూర్యాపేట, కోదాడ, హూజూర్ నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపల్ కేంద్రాలతో పాటు ఆయా మండల కేంద్రాలు, గ్రామాల్లో బందోబస్తు కోసం 900 మంది సిబ్బందిని కేటాయించారు. ఇద్దరు అదనపు (మిగతా2లో)



## బిజెపి ఎస్‌సి మోర్చ రాష్ట్ర కార్యదర్శిగ్గా రమేష్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శిగా మిర్యాలగూడకు చెందిన ఎడ్ల రమేష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. అత్యధిక సభ్యత్వాలు చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర నాయకుల కు, జిల్లా నాయకలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## జిట్టాకు నివాళి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** విదేశాల్లోనూ జిట్టా బాలకృష్ణారెడ్డికి అభిమానులు ఘనమైన నివాళి అర్పించారు. ఆస్ట్రేలియా దేశంలో ఉన్న తెలంగాణ వాసులు కొవ్వొత్తుల ర్యాలి నిర్వహించారు. ఫ్లోరైడ్ రహిత సమాజం కోసం ఆయన చేసిన త్యాగాన్ని కొనియాడుతూ ఉద్యమ జ్ఞాపకాలను గుర్తుచేస్తూ భావోద్వేగానికి గురయ్యారని మండల జిట్టా మండల అభిమానులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చప్పిడి సందీప్ రెడ్డి, సాయిరాం రెడ్డి, కాసిం మజీద్, ప్రసాద్, వినయ్, శివ, సన్నీ, శంకర్‌లు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడిలో గణపయ్య..

(మొదటి పేజీ తరువాయి)

పట్టణంతో పాటు మిర్యాలగూడ, దేవరకొండ వంటి ప్రధాన పట్టణాలలో గణేష్ నిమజ్జన శోభ యాత్రను జిల్లా పోలీసు కార్యాలయం కమాండ్ కంట్రోల్ పర్యవేక్షించారు.

**నిమజ్జన భద్రత కోసం 950 మంది సిబ్బంది**

గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా జిల్లా పోలీసు శాఖ బారీ భద్రతను ఏర్పాటు చేసింది. జిల్లాలో ఒక ఎస్‌పి, ఇద్దరు ఏఎస్‌పిలు, ఆరుగురు డిఎస్‌పిలు, 28 మంది సిఐలు, 70 మంది ఎస్‌ఐలు, 620 మందికి పైగా ఏఎస్‌ఐలు, కానిస్టేబు ళ్లు, హోంగార్డులు, ఏఆర్ సిబ్బంది , 250 మంది ట్రైనీ కానిస్టేబుళ్లు బందోబస్తు విధులు నిర్వహించారు.







# రెడ్ క్రాస్ సంస్థ సేవలు ప్రశంసనీయం

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** ప్రతి మనిషిలో సేవా తత్పర్తను అవలంబించుకోవాలని ఆపదలో ఉన్న సాటి మనిషిని ఆదుకోవడం కనీసం మానవ ధర్మం అని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో జిల్లా కలెక్టర్ సూచన మేరకు గత వారం రోజుల క్రితం నిరంతరాయంగా కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లా రూరల్ ఏరియాలోని కాసన తండా, వలయతండా గ్రామాలలో నివాస గృహాలు నీట మునిగి సర్వం కోల్పోయి ఇబ్బంది పడుతున్న ప్రజలను ఆదుకోవాలని ఉద్దేశంతో జిల్లా రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు 4 లక్షల రూపాయల విలువ గల 300 కుటుంబాలకు సరిపడ నిత్యవసర సరుకులు, వంట సామాగ్రి, బట్టలు, బెడ్ షీట్స్, టార్పాలిన్ పట్టాలు తదితర వస్తువులను జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు ఆర్థిక సహకారంతో జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్ క్రాస్ అధ్యక్షులు సి. నారాయణ రెడ్డి చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో రెడ్ క్రాస్ సంస్థ సేవలు ప్రశంసనీయమని అదేవిధంగా మన తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మేనేజింగ్ కమిటీ సభ్యులు స్వచ్ఛందంగా వరద బాధితులను ఆదుకోవాలని ఉద్దేశంతో వారికి కావాల్సిన నిత్యవసర సరుకులు అందజేయాలనే ఆలోచన చాలా గొప్ప ఆలోచన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్ రెడ్డి, రాష్ట్ర ఎం.సి మెంబర్ మందడి నర్సిరెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ పుల్లారావు, ట్రెజరర్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేనేజింగ్ కమిటీ మెంబర్స్ కోటేశ్వరావు, ఎస్ సరస్వతి, బుక్కీశ్వరయ్య, జల్లా దశరథ, ఊరుకొండ ప్రభాకర్ రెడ్డి, సభ్యులు రాజలింగం , యాదగిరి పాల్గొన్నారు.



## చిన్నారులకు అన్నదానం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణానికి చెందిన కుంచం శ్రీనవాస్ సరిత దంపతులు తమ కుమార్తె కె.కెజియ పుట్టిన రోజు సందర్భంగా ఫెయిత్ బంజారా నిర్వాహకులకు సోమవారం అన్నదాన చేశారు. స్వీట్లు, చాక్లెట్స్, పండ్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో సైదానాయక్, సంధ్యారాణి, రమాబాయి, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శోభాయాత్ర

**ప్రజాపక్షం/భువనగిరి:** శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి యూత్ సభ్యులు తండా సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన గణనాధుని మండపం వద్ద ఆదివారం రాత్రి నిర్వహించిన గణనాథుని శోభాయాత్ర జోరుగా సాగింది. 11 కిలోల లడ్డును ఆకుతోటబావితండా గ్రామానికి చెందిన కె. శ్రీకాంత్ తండ్రి లక్ష్మ ణ్ (చిన్న) వేలం పాటలో రూ.20వేలకు దక్కించుకున్నారు.



## సాయుధ పోరాట వారోత్సవాలు





**ప్రజాపక్షం/తుర్కపల్లి:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల వారోత్సవాల సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు, ఇబ్రాహింపురం, గంధమల్ల గ్రామాల్లో సీపీఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాగారం అంజయ్య, గుజ్జుక మహిపాల్, కలకుంట్ల సత్యనారాయణ, లింగాల ఇస్తారి, బత్తుల కుమారస్వామి, రమేష్, రాజు, గ్రామ పంచాయతీ కార్మికులు గడిపే యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వలిగొండ :** వారోత్సవాల సందర్భంగా సిపిఐ వలిగొండ మండల కౌన్సిల్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆరూరు, నర్సాపురం, దుప్పల్లి ,గోపరాజుపల్లి, చిత్తాపురం గ్రామాలలో స్వాతంత్ర సమరయోధుల పేర్లు నిర్మించిన స్థూపాల వద్ద ఎర్రజెండా ఎగరేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలపాక యాదయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంజి వీరస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మహేష్ పాల్గొన్నారు.

# అంగరంగవైభవంగా శోభాయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

ఎస్‌పిలు, 4 డిఎస్‌పిలు, 25 మంది సిఐలు, 50 మంది ఎస్‌ఐలు, 150 మంది ఎఎస్‌ఐ, హెడ్ కానిస్టేబుల్‌లు, 400 మంది కానిస్టేబుల్, హోంగార్డులు, 40 మంది స్పెషల్ పార్టీ సిబ్బంది, మహిళ సిబ్బందితో పాటు మరో 180 మంది ట్రైనీ కానిస్టేబుల్‌లను, ఎన్‌సిసి క్యాడర్‌ను నియమించారు. ఇది ఇలా ఉంటే శోభయాత్ర, గణేష్ నిమజ్జనం పర్యవేక్షణ కోసం సిసి కెమెరాలు, వీడియోగ్రాఫి, పోటోగ్రాఫీలను అందుబాటులో ఉంచారు.

గంగమ్మ ఓడికి చేరిన గణనాథుడు

తొమ్మిది రోజులు ఘనంగా పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. ఉదయం 9 గంటల నుండి ఆయా ప్రాంతాల భక్తులు శోభయాత్రగా బయలు దేరి తమ సమీపంలోని చెరువులు, కుంటలు, కాల్వల్లో గణనాథున్ని నిమజ్జనం చేశారు. ఇందు కోసం ఆయా మున్సిపాటిలతో పాటు మండల కేంద్రాల్లో అధికారులు చెరువులు, కాల్వల వద్ద ప్రత్యేక భారీ క్రేన్లను ఏర్పాటు చేసి భక్తులు తీసుకవచ్చిన విగ్రహాలను వాటి సహాయంతో నీటిలో వదిలారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రాత్రి పొద్దుపోయేంత వరకు నిమజ్జన కార్యక్రమం కొనసాగింది. జిల్లా ఎస్‌పి సన్‌ప్రీత్ సింగ్ పర్యవేక్షణలో జిల్లా



అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావు, సూర్యాపేట డిఎస్‌పి రవి, పట్టణ ఇన్ స్పెక్టర్ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు సద్దుల చెరువు కట్ట వద్ద తిష్టవేసి విగ్రహాల నిమజ్జనం సజావుగా సాగేలా చూశారు.

**గణనాథున్ని నిమజ్జనం చేసిన కలెక్టర్ దంపతులు**

తమ నివాసంలో ప్రతిష్టించిన గణనాథున్ని నిమజ్జనం చేసేందుకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ దంపతులు స్వయంగా జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు వద్దకు తరలి వచ్చారు. ఆ విగ్రహాన్ని నిమజ్జనం చేసిన ఆయన విగ్రహాలను నిజ్జనం చేస్తున్న తీరును పరిశీలించి అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి పలు సూచనలు, సలహాలు చేశారు.

## రికార్డు స్థాయిలో లడ్డూ వేలంపాట

**ప్రజాపక్షం/కోదాడ:** ప్రతి ఏడాది కోదాడ కాన్వాసింగ్ అసోసియేషన్ వినాయకుడి లడ్డూ వేలంపాట కోదాడ ప్రాంతంలో రికార్డు స్థాయిలో ఉంటుంది. కాగా ఈ ఏడాది కూడా ఆ రికార్డును నిలబెట్టుకుంది. సోమవారం నిమజ్జనం సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాటలో న్యూ షిర్డి లారీ సప్లై ఆఫీస్ కోదాడ యజమానులు పిన్నపురెడ్డి వీరారెడ్డి,కంబాల వీరబాబులు రూ.1,15,116లకు పాడి చేజిక్కించుకున్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ హాజ రై లడ్డూను పాడిన యజమానులకు అందచేసి అభినందించారు.



## ముత్యాలమ్మ జాతర

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పట్టణంలో ప్రతి ఏడాది జరిగే ముత్యాలమ్మ జాతరలో భాగంగా సోమవారం రెండవ రోజు అయిన వయసు ముత్యాలమ్మ జాతరను కన్నుల పండువగా నిర్వహించారు.ఆలయంలో అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరణ చేశారు. పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ముత్యాలమ్మ జాతర కమిటీ సభ్యులు,పోలీస్‌శాఖ ఆధ్వర్యలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేయడం జరిగింది. అమ్మవార్లను మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చనవి, వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి,పలువురు కౌన్సిలర్లు దర్శించుకోవడం జరిగింది.



## రైతులను ఆదుకోవాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్‌:** ఎండిపోతున్న పంట పొలాలకు తక్షణమే నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండలంలోని అమరవరం గ్రామంలో ఎండిపోతున్న పంట పొలాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాల్వ కట్టలు తెగి పదిరోజులు దాటుతున్న అధికారులు టెండర్ల పేరుతో కాలయాపన చేయడం వలన ఏమీ ఆధారం లేని రైతుల పంట పొలాలు ఎండిపోతున్నాయి అన్నారు. .కార్యక్రమంలో మాడూరి నరసింహాచారి,పారుపల్లిశ్రీనివాస్,సామల అనిమిరెడ్డి,ఉస్తేల సైదిరెడ్డి,షేక్ ఖాసీం,శాఖమూర్తి కృష్ణమూర్తి,కట్ట చిన్న గోపాలరావు,తేనె సీతారాములు,వెంకన్న పాల్గొన్నారు.



## కృష్ణకుమారి మృతి తీరనిలోటు

**ప్రజాపక్షం/కోదాడ:** మాజీ జడ్‌పిటిసి మందలపు కృష్ణ కుమారి మృతి మండల అభివృద్ధికి తీరనిలోటని మాజీ జడ్‌పి చైర్‌పర్సన్ గుజ్జ దీపిక అన్నారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్లో జరిగిన స్వర్గీయ మందలపు కృష్ణకుమారి సంతాప సభలో ఆమె హజరై మాట్లాడారు. కృష్ణకుమారి ఆకస్మీకంగా మృతిచెందడం తీవ్రమైన బాధను కలిగించిందన్నారు. కృష్ణ కుమారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీలరమేష్,వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ బాబు, మహబూబ్‌జాని పాల్గొన్నారు.



## కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా శ్రీను నాయక్

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలం ధాకు తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడుగా ఎన్నిక నియామక పత్రాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ తన పట్ల నమ్మకంతో మండల పార్టీ అధ్యక్షుడు ఎన్నికకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే, పార్టీ జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

# విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు



**ప్రజాపక్షం/వేములపల్లి:** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పలు గ్రామాలలో గణేష్ మండపాల దగ్గర మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు పలువురు నేతలు హాజరై మాట్లాడుతూ ప్రజలంతా కులమేత బేధాలు మరిచి భక్తి శ్రద్ధలతో వినాయక చతుర్థి సంబరాలు జరుపుకోవడం వల్లే స్నేహ సంబంధాలు బలపడతాయని అన్నారు. ఈ సందర్భంగా వేములపల్లి నాంచారమ్మ గడ్డ యూత్,ఆమనగల్లులో స్పందన యూత్ గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్టల శ్రీను విఘ్నేశ్వరి,వల్లంపట్ల ఝాన్సీ ప్రవీన్, సీమోను, పటేల్ ముత్తయ్య, దైద పిచ్చయ్య సైదులు కిరణ్ వల్లంపట్ల లింగయ్య, చిన్న ప్రవీణ్, తక్కెలపల్లి అంబేద్కర్, వల్లంపట్ల వెంకన్న,అశోక్ బిఆర్ఎస్ మండల యువజన నాయకుడు వలంపట్ల భరత్,రేవంత్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** వినాయకుని నిమజ్జన శోభాయాత్ర కార్యక్రమంలో భాగంగా పట్టణం లోని సహకార కేంద్రం బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన శోభాయాత్రను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశుని లడ్డు వేలం నిర్వహించగా బ్యాంకు మేనేజర్ ఉప్పల రవీంద్ర కుమార్ 30 వేల రూపాయలకి లడ్డుని దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో మిరియాల శ్రీనివాస్, విక్రమ్, సింగం రాజు, అశోక్, భరత్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోతె:** చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేవదేవుడైన గణేషుని ప్రతిష్టించి తొమ్మిది రోజులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించి సోమవారం శోభయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. ఆయా గ్రామాల్లో చిన్నల నుండి పెద్దల వరకు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒకరిపై మరోకరు రంగులు చల్లుకోని నృత్యాలు చేస్తూ గ్రామాల సమీపంలోని చెరువుల్లో గణనాథుని నిమజ్జనం చేశారు.



**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణంలో గణేష్ నిమజ్జనం ఉత్సవ కమిటీలు సోమవారం డప్పు చప్పుళ్లతో, కోలాటాలు నృత్యాలతో మహిళలు,పిల్లలు ఘనంగా నిర్వహించారు. గత తొమ్మిది రోజులుగా పూజలందుకున్న గణానాథుడు గణపతి బొప్పా మోరియా ఆదా లడ్డూ ఖాలియా అంటూ భక్తులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గంగకు చేర్చారు. పలు చోట్ల ప్రజాప్రతినిధులు హజరై నిమజ్జనం ఊరేగింపులను ప్రారంభించారు.కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు,నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ:** పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో ది కోదాడ మెకానికల్ యూనియన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సోమవారం నిమజ్జనం సందర్భంగా భారీ అన్నదానం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు,సీనియర్ నాయకులు గుళ్లపల్లి సురేషలు అన్నదానాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆటో మెకానికల్ యూనియన్ ఆధ్యాత్మిక కార్యక్రమాలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీలరమేష్,యెర్నేని బాబు, సిహెచ్ లక్ష్మీ నారాయణరెడ్డి,ముత్తవరపు పాం డు రంగారావు,వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్ కర్రి సుబ్బారావు,సరోజ శ్రీనివాస్,మేళ్లచెర్వు హనుమంతరావు,రాజా రమేష్,కొమ్మినేని నాగేశ్వరరావు, యల్లయ్య, కమలాకర్, శ్రీను,భక్తులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ హాలియా:** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహం చేతిలో పెట్టిన లడ్డు భారీ ధర పలికింది. గత కొన్నేళ్లుగా గణేష్ చేతిలో పెట్టిన లడ్డుకు నిర్వహిస్తున్న వేలం పాటలో భక్తులు భారీగా పాల్గొని లడ్డును దక్కించుకుంటున్నారు. దీనిలో భాగంగానే హాలియాలోనే అనన్య గేటెడ్ కమ్యూనిటీలో పెట్టిన గణేష్ విగ్రహం వద్ద సోమవారం నిర్వహించిన లడ్డు వేలంలో భారీ ధర పలికింది. హాలియాకు చెందిన రిక్కల జానారెడ్డి పద్మ దంపతులు ఈ వేళలో పాల్గొని గణేష్ ని వద్ద ఉన్న లడ్డును రూ.2,01116 లకు వేలంలో పాడి లడ్డును దక్కించుకున్నారు. ఇప్పటివరకు హాలియా మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో లడ్డుకు పాడిన భారీ ధర కావడం గమనార్హం.





**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపాల వద్ద దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు ఎంఎల్‌ఏను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజీ ఎంపీపీలు జాన్ యాదవ్,సర్వయ్య, గోవింద్, డిఎస్‌పి గిరిబాబు,వేణుధర్ రెడ్డి,రుక్మా రెడ్డి,శ్రీశైలం యాదవ్, పున్న వెంకటేశ్వర్లు,కిన్నెర హరికృష్ణ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక రెడ్డికాలనీ కోదండ రామాలయంలో ఆదర్శప్రాయంగా ఉండాలని ఆలయంల పెట్టిన మట్టి గణపతి విగ్రహాన్ని ఆలయంలోనే అభిషేకాలు, పూజలు చేసి ఆలయంలోనే నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, నాయకులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, పైడిమర్రి నరసిహారావు, మందడి రవీందర్‌రెడ్డి, తాళ్ల వెంకట్‌రెడ్డి, గార్లపాటి పండిత్‌రెడ్డి, రంగా శ్రీధఱ్, సురేష్, మోహన్‌రెడ్డి, రాంరెడ్డి, మదన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## నిమజ్జన ప్రాంతం పరిశీలన

**ప్రజాపక్షం/ హాలియా:** హాలియా మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు వద్ద గల సాగర్ ఎడమ కాలువలో చేపట్టిన ఉన్న గణేష్ నిమజ్జన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సోమవారం సాయంత్రం పరిశీలించారు. నిమజ్జన సమయంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఎడమ కాలువ వద్ద భారీ క్రేన్లు, విద్యుత్ దీపాలు, గజ ఈతగాళ్లు, నిమజ్జనం సమయంలో ఉండేలా చూడాలని తెలిపారు. గణేశుని నిమజ్జనం చేసే సమయంలో భక్తులు ఎడమ కాలువలోకి దూకకుండా సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించాలని చెప్పారు. ఈ సమయంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గా రెడ్డి, తాసిల్దార్ జయశ్రీ ఉన్నారు.

## సాయుధ పోరాట యోధులకు సన్మానం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న యోధులైన మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన పెద్దరపు లచ్చయ్య, బొంగరాల కనకమ్మ, ముగల లక్ష్మమ్మలను సోమవారం సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయుధ పోరాట చరిత్రను రైతులు లిఖించుకున్న చరిత్ర అని, భూమికై, భుక్తికై, వెట్టిచాకిరి విముక్తికై కమ్యూనిస్టులు చేసిన త్యాగాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో నాయకులు డి.మల్లేష్, నూకల జగదీశ్చంద్ర, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, బొగ్గారపు కృష్ణయ్య, శ్రీనివాస్, గోపి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## డిజె యజమానిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/మోతె:** ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగిస్తూ వినాయక నిమజ్జనంలో అనుమతి లేకుండా సోమవారం డిజెను ఏర్పాటు చేసిన రాంపురంతండాకు చెందిన ధరావత్ మహేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అతడి డిజేను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. కమిటీ నిర్వహకులు మైనంపాటి సాయి, మైనంపాటి మహేందర్ రెడ్డి, అశోక్ రెడ్డిలపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ యాదవేందర్ రెడ్డి తెలిపారు.

## గౌడ సంఘం అధ్యక్షుడిగా వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/ శాలిగౌరారం:** శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల గ్రామ గౌడ సంఘం నూతన అధ్యక్షునిగా భూపతి వెంకటేశ్వర్లుని గౌడ సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి వెంకన్న, భూపతి జానయ్య, కొంపల్లి సత్తయ్య, భూపతి మల్లయ్య, మాధగోని అంజయ్య, భూపతి సత్తయ్య, బొడిగె నాగయ్య, భూపతి శ్రీనివాస్, కట్టగూరి బాలకృష్ణ, శిగ వెంకన్న , భూపతి నాగరాజు, మాధగోని సతీష్, భూపతి సతీష్, కట్టకూరి లింగయ్య, మాధగోని శ్రీను పాల్గొన్నారు.

## ఇంజనీర్లకు సన్మానం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీర్ మోక్షగుంగం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్స్ డే మహోత్సవాన్ని సోమవారం లయన్ టికెవి.రంగాచార్యులు రంగనాయకమ్మల లయన్ ఐ ఆసుపత్రిలో ఇంజనీర్స్‌కు సన్మానం చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు లింగయ్య, కార్యదర్శి మల్లారెడ్డి, కోశాధికారి బిఎం.నాయుడు, లయన్స్‌క్లబ్ సభ్యులు, ఐ ఆసుపత్రి కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** తొండలవాయ్ గ్రామానికి చెందిన చిన్నపాక వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో గ్రామ కాంగ్రెస్ యువనేత బింగి మహేష్ యాదవ్ వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం రూ. 5 వేల రూపాయలను వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తొండలవాయి మాజీ సర్పంచ్ బింగి కొండయ్య,చింత శివ శంకర్,మనోజ్ రమేష్ పాల్గొన్నారు.



## ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ పనుల పరిశీలన

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని కరక్కాయలగూడెం వద్ద ఉన్న ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ గండి పడింది.రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎన్నెస్పీ అధికారులు,కాంట్రాక్టర్లు యుద్ధ ప్రాతిపదికన పనులకు శ్రీకారం చుట్టారు.సోమవారం కెనాల్ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెనాల్‌కు గండి పడిన పనులను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయించి నీటిని విడుదల చేస్తుందన్నారు.కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి దొంగరి వెంకటేశ్వర్లు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్‌దేశ్



ముఖ్, మాజీ ఎంపిపి గూడెపు శ్రీనివాస్,జిల్లా మైనార్టీ అధ్యక్షుడు నిజామొద్దిన్,కొణతం శ్రీనివాస్‌రెడ్డి, దొంగరి సత్యనారాయణ,మాజీ ఎంపిటిసి మచ్చ వెంకటేశ్వర్లు,లింగగిరి పిఏసిఎస్ చైర్మన్ గోపాలరావు,చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి,నాగిరెడ్డి, ఎన్నెస్పీ అధికారులు పాల్గొన్నారు.

# సర్వ మతాలకు నిలయం సూర్యాపేట

## ప్రశాంత వాతావరణంలో గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సూర్యాపేట సర్వ మతాలకు నీలయమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డిలు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పూలసెంటర్‌లో భానుపురి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ వేదాంత భజన మందిరం వద్ద ఏర్పాటు చేసిన వినాయక లడ్డు వేలం నిర్వహించారు. ఈ వేలంలో రూ. లక్ష 20వేలకు కొత్తూరి సందీప్ దక్కించుకోగా వారు లడ్డుప్రసాదాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ భక్తులు కులమతాలకు అతీతంగా గణేష్ నవరాత్రి వేడుకలను ప్రశాంత వాతవరణంలో జరుపుకోవడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్, భానుపురి ఉత్సవ సమితి అధ్యక్షులు రంగరాజు రుక్మారావు, వివిధ పార్టీల నాయకులు, కౌన్సిలర్లు, భానుపురి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**వ్యవసాయ మార్కెట్ యార్డులో:** జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాడ్గుల నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథున్ని శోభయాత్ర వైభవంగా నిర్వహించి నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు మండపం వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి లడ్డు వేలం నిర్వహించారు. రూ. 23,316లకు శ్రీరంగం శ్రీను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పుల సత్యనారాయణ, అయ్యప్ప, శ్రీశైలం, నర్సిరెడ్డి, నాగేశ్వర్ రావు, సౌదయ్య, వెంకన్న, శేఖర్, మురళి, రామారావు పాల్గొన్నారు.

**మార్గదర్శి యూత్ ఆధ్వర్యంలో:** ఆది దేవుడు వినాయకుడు ప్రతి కుటుంబాన్ని చల్లగా చూడాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నేరళ్ళ లక్షమమ్మ అన్నారు. పట్టణంలోని నల్లాలబావి వద్ద మార్గదర్శి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి లడ్డు వేలం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేరేళ్ళ మధు గౌడ్, సలిగంటి వీరేంద్ర, శ్రీను, పెద్ద వెంకన్న, రాజేష్, వేణు, ఉపేందర్, ఉపేంద్రచారి, నరేష కార్తీక్, యథిన్, మిథున్, సాయి పాల్గొన్నారు.

**గోల్ డిగర్ యూత్ ఆధ్వర్యంలో:** ఆంజనేయస్వామి రూపంలో భారీ మట్టి వినాయకున్ని గోల్ డిగర్





యూత్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేయడం అభినందనీయమని కొల్లు సుకన్య, కూనుకుట్ల శారదాదేవిలు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్‌కె గార్డెన్‌లో గోల్ డిగర్ ఉత్సవ కమిటి అధ్యక్షులు కొల్లు రణదీప్‌రెడ్డి( బంటి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద లడ్డు వేలం నిర్వహించారు. రూ. లక్ష 61వేలకు కాలనికి చెందిన నూకల బ్రిజేష్ రెడ్డి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో బొల్లం ఫణి, ఎండి సయిఫ్ ఉద్దీన్, మామిడి మహేష్, రాపర్తి అజయ్, బూర సందీప్ తితరులు పాల్గొన్నారు.

**30వ వార్డులో:** జిల్లా కేంద్రంలోని శ్రీశ్రీ నగర్‌లో ఉత్సవ కమిటీ అధ్యక్షులు దొంతిరెడ్డి సైదిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి లడ్డు వేలం నిర్వహించారు. రూ. 25వేలకు కాలనికి చెందిన నిర్మల దక్కించుకున్నారు. రంగరాజు రుక్మారావు, బడుగుల శ్రీనివాస్, కడియం గిరిమాజీ, బొమ్మగాని శ్రీను, మాదాల వెంకటేశ్వర్ రావు, నరేందర్ రెడ్డి, బిక్షంరెడ్డి, మాలి సతీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

**సూర్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో:** పట్టణంలోని 30వ వార్డు సూర్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక విగ్రహం వద్ద నిమజ్జనం సందర్భంగా పూజలు నిర్వహించారు. రూ. 51వేలకు పాలకుర్తి వెంకటేష్‌ఉమాదేవి దంపతులు దక్కించుకున్నారు.

దాసరి నాగరాజును వరించిన వినాయకుడుపట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ప్రతి సంవత్సరంలా నిర్వహించిన స్కూటీ లక్కి డ్రాలో రాజీవ్ నగర్‌కు చెందిన దాసరి నాగరాజు(డి)ను గణనాథుడు వరించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్కీ డ్రాలో స్కూటీ రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గండూరి రాధికరమేష్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.











## గ్రామ సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మండలం పరిధిలోని కొండపాకని గూడెం గ్రామంలో గత ప్రభుత్వ పాలనలో సమస్యలు పేరుకుపోవడంతో వాటిని పరిష్కరించాలంటూ ఆ గ్రామ సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర రహదారులు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం పట్టణంలోని వివేరా హోటల్ లో ఆగిన మంత్రిని కలుసుకొని పలు సమస్యలతో గ్రామ ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారని, వీధుల్లో సిసి రోడ్ల ఏర్పాటు, వీధిలైట్లు, ప్రభుత్వ అనుసంధాన కార్యాలయాలకు పక్కా భవనాలను, ప్రధమ చికిత్స కేంద్రంలతో పాటు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలంటూ మంత్రిని ఆయన కోరారు. సమస్యలపై మంత్రి స్పందిస్తూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## బిఎన్‌రెడ్డి విగ్రహం పెట్టాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** తెలంగాణ సాయుధ పోరాట యోధులు బిఎన్ రెడ్డి, మద్దికాయల ఓంకార్‌ల విగ్రహాలను హైద్రాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, వసుకుల మట్టయ్య, జిల్లా అధ్యక్షులు షెక్ నజీర్‌లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 60ఫీట్ల రోడ్డులో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవం సందర్భంగా బిఎన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఏపూరి సోమన్న, రమేష్, బుచ్చకోటయ్య, ఉగ్రయ్య, అన్వర్, భద్రమ్మ, సంజీవ, వెంకన్న, జానీ, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడాలి



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** మనం నిర్వహించుకునే పండుగల వల్ల పర్యావరణానికి హాని కలుగకుండా నిర్వహించడం వల్ల ప్రకృతిని కాపాడిన వారిని అవుతామని నార్కట్‌పల్లి ఎస్ఐ క్రాంతి కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి పట్టణంలోని యువ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మట్టి వినాయక ప్రతిమ వద్ద ఎస్ఐ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల ఉషయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన సైదులు, వద్దే భూపాల్ రెడ్డి, యువ యూత్ కమిటీ సభ్యులు కన్నెబోయిన నరసింహ, బోయపల్లి శ్రవణ్, మహేందర్ రెడ్డి, సత్తిరెడ్డి, శివకుమార్ రెడ్డి, సాయి, ప్రసాద్, కళ్యాణ్, గణేష్, వెంకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వెంకట్ రెడ్డి పరామర్శ



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** నార్కెట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య అత్త ఇటీవల అనారోగ్యంతో మరణించిన దాసరిగూడెం గ్రామానికి చెందిన పొలగోని బుచ్చమ్మ చిత్రపటానికి రాష్ట్ర రహదారులు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య,నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి,గుమ్మల మోహనరెడ్డి ,అబ్బగోని రమేష్, వద్దే భూపాలరెడ్డి పాల్గొన్నారు.

## స్వరాజ్యం మృతి పట్ల పలువురి సంతాపం

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి** : నార్కట్ పల్లి పట్టణానికి చెందిన రాపర్తి స్వరాజ్యం అకాల మరణం చెందండంతో ఆమె పార్థివదేహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో మాజీ ఎంపిటిసిలు పాశం శ్రీనివాసరెడ్డి,ఐతరాజు యాదయ్య, పుల్లెంల ముత్తయ్య,మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సట్టు సత్తయ్య, ఎండి అజీజ్,ఎస్‌కె సమ్మద్,వద్దే నర్సింహ గౌడ్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



## దైవచింతనతో మానసిక ప్రశాంతత



ప్రజాపక్షం/దేవరకొండ : దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలు నాయక్ అన్నారు.సోమవారం డిండి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ తల్లి పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు,ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఎంఎల్‌ఏను సత్కరించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కోఆర్డినేటర్ సీరాజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి,మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,సిపిఐ మండల సహాయ కార్యదర్శి,ఖానాపూర్ మాజీ సర్పంచ్ తిప్పర్తి విజేందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య పాల్గొన్నారు.

డిండి మండలంలోని ఎర్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఎంఎల్ఏ సందర్శించి,స్వామి వారిని దర్శించుకొని గణనాథుని ప్రత్యేక పూజలు నిర్వహించి,శోభ యాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,లక్ష్మయ్య, అక్రం, ఇద్దయ్య, షకీల్, షఫీ,వర్మ,అనిల్, జంగయ్య, మాసూం,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

